సాక్షి 24|7

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం | 7-1-2018



నేటి నుంచి ఫ్లెమింగో ఫెస్టివల్

సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం నుంచి మూడు రోజుల పాటు ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహించనున్నారు. కలెక్టర్ ఆర్.ముత్యాలరాజు పర్యవేక్షణలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ పండగను స్టేట్ మెగాఫెస్టివల్‌గా ప్రకటించి రూ.3 కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందే.

16 లో

నెల్లూరుకు ఔటర్ రింగ్‌రోడ్డు



కోడూరుపాడు 'జన్మభూమి' సభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబునాయుడు

- 2019 మార్చికల్లా దగదర్తి విమానాశ్రయం పూర్తి
- సీఎం చంద్రబాబునాయుడు

నెల్లూరు రూరల్:

నెల్లూరు నగరానికి ఔటర్ రింగ్‌రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. నెల్లూరు మండలంలోని కోడూరుపాడులో శనివారం నిర్వహించిన జన్మభూమి–మా ఊరు సభలో సీఎం మాట్లాడారు. నెల్లూరు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఔటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదనను తయారు చేయాలని అధికారులకు ఆదేశించారు. జాతీయ రహదారుల అభివృద్ధిలో భాగంగా వెంకటగిరి పట్టణానికి ఎక్స్‌ప్రెస్ వే వేస్తున్నట్లు తెలిపారు. కోడూరుపాడు నూతన లేవుట్‌లో పేదలకు

- మిగతా 2లో..

ముగిసిన టెన్నిస్ టోర్నీ

- బాలికల సింగిల్స్ విజేత ఆంధ్రప్రదేశ్

16 లో

ఏపీజెన్‌కోలో విద్యుత్ ఉత్పత్తి

ముత్తుకూరు: నేలటూరులోని దామోదరం సంజీవయ్య ఏపీ జెన్‌కో ప్రాజెక్ట్‌లో బొగ్గు కొరత వల్ల సుమారు 45 రోజుల విరామం తర్వాత శనివారం విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించారు. లోడ్ డిస్పాచ్ సెంటర్ నుంచి శుక్రవారం వచ్చిన ఆదేశాల మేరకు ఇంజినీర్లు వెంటనే రంగంలోకి దిగారు. వేకువజామున 4.26 గంటలకు ఒకటో యూనిట్‌ని సింక్రనైజింగ్ చేశారు. ఈ యూనిట్‌లో మాత్రమే 500 మెగావాట్ల మేరకు విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. ప్రాజెక్ట్‌లోని రెండు యూనిట్ల నుంచి జరిగిన విద్యుత్ ఉత్పత్తి కంటే రెండు యూనిట్ల నుంచి ఉత్పత్తి నిలిపివేసిన రోజులే అధికం. ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో బొగ్గు నిల్వలు 2.50 లక్షల టన్నులు ఉన్నట్టు ఇంజినీర్లు తెలిపారు.







నెల్లూరుకు ఔటర్ రింగ్‌రోడ్డు

▶మొదటి పేజీ తరువాయి

ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. నెల్లూరు జాతీయ రహదారి నుంచి కోడూరుపాడు వరకు నాలుగు కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరించి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో దగదర్తి విమానాశ్రయం పనులను 2019 మార్చి కల్లా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కృష్ణపట్నం ప్రాంతంలో సెజ్‌ను ఏర్పాటు చేసి పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. నెల్లూరు నుంచి చెన్నై వరకు ఇండ్రస్టియల్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా జిల్లాలో మూడు ఎయిర్‌పోర్టులను తీసుకొస్తామన్నారు. కాకినాడ నుంచి పాండిచ్చేరి వరకు బకింగ్‌హోం కెనాల్‌ను ద్వారా జలరవాణాను అభివృద్ధి చేస్తామన్నారు. జన్మభూమి–మా ఊరు ప్రాధాన్యత, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఫైబర్ గ్రిడ్ ద్వారా ప్రతి కుటుంబానికి రూ.149కే ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పిస్తామన్నారు. గ్రామాల్లో అంతర్గత రోడ్లు, పంచాయతీ కార్యాలయాలకు నూతన భవనాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. తొలుత జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. బలిజపాళెం అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులను సీఎం చంద్రబాబు పలు ప్రశ్నలు అడగ్గా చిన్నారులు సరైన సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ స్కూల్‌కు ఏమి కావాలో అంగన్‌వాడీ కార్యకర్తను కోరుకోమనడంతో నూతన భవనం కావాలని అడిగారు. వెంటనేనూతన భవనానికి రూ.20 లక్షలు మంజూరు చేస్తూ, కార్యకర్తకు రూ.25వేలు ఇన్సెంటివ్ ప్రకటించారు. మున్సిపల్ జూనియర్ కళాశాల విద్యార్థులు మాట్లాడుతూ తాము డాక్టర్ చదవాలని సీఎంను కోరగా వారి చదువు కోసం ఒక్కొక్కరికి రూ.50వేలు వంతున డిపాజిట్ చేస్తున్నట్లు చెప్పారు. తొలుత హెలిప్యాడ్ వద్ద టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర, మాజీ మంత్రి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి సీఎంకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలకు రూ.6 కోట్ల రుణాల చెక్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్(గ్రామీణ్), ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ, డ్వామా, ఐసీడీఎస్, మెప్మా, హౌసింగ్ శాఖలు ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్స్‌ను చంద్రబాబు పరిశీలించారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. అనంతరం సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అమర్‌నాథ్‌రెడ్డి, పి.నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, బొల్లినేని రామారావు, పాశం సునీల్‌కుమార్, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, వాకాటి నారాయణరెడ్డి, స్త్రీ, శిశుసంక్షేమ శాఖ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, మాజీ ఎమ్మెల్యేలు, బీద మస్తాన్‌రావు, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, పరసారత్నం, కంభం విజయరామిరెడ్డి, డీసీసీబీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర మేయర్ అబ్దుల్ అజీజ్, స్థానిక కార్పొరేటర్ లేబూరు పరమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఏపీని ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చేందుకు కృషి

- సీఎం చంద్రబాబునాయుడు



భవనాలను ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు

వెంకటాచలం: ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్, ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు. వెంకటాచలం మండలం కాకుటూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ(వీఎస్‌యూ) భవనాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ విద్యా విధానంలో పాత సిలబస్‌ను కొనసాగిస్తూ బోధనలో వినూత్న మార్పులు తీసుకొచ్చేందుకు అధ్యాపకులు చొరవచూపాలన్నారు. చదువు ద్వారానే పేదరికం దూరం అవుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ అభివృద్ధికి కమిటీని నియమిస్తామన్నారు. అవసరమైతే రూ.50 కోట్లైనా వెచ్చించి యూనివర్సిటీని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పి.నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కలెక్టర్ ఆర్.ముత్యాలరాజు, వీఎస్‌యూ వైస్ చాన్సలర్ వి.వీరయ్య పాల్గొన్నారు.

సీఎం సభకు జనం కరువు



జనం లేక సభలో ఖాళీగా ఉన్న కుర్చీలు

వెంకటాచలం: మండలంలోని కాకుటూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీలో శనివారం నిర్వహించిన సీఎం చంద్రబాబు సభ జనం లేక వెలవెలబోయింది. వీఎస్‌యూ భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి చంద్రబాబు హెలికాప్టర్‌లో వీఎస్‌యూ ప్రాంగణంలో దిగారు. భవనాలను ప్రారంభించి, బహిరంగ సభలో మాట్లాడారు. అయితే సభకు టీడీపీ నాయకులు ఆశించిన స్థాయిలో జనం రాకపోవడంతో సభా ప్రాంగణంలో కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి.





వెంకయ్యస్వామి శిష్యుడు కన్నుమూత



మాకాని భౌతిక కాయం

నెల్లూరు(బృందావనం): అవధూత గొలగమూడి వెంకయ్యస్వామి ప్రథమ శిష్యుడు మాకాని వెంకట్రావ్ (86) శనివారం కన్నుమూశారు. మూలాపేట బ్రాహ్మణవీధిలోని గురునిలయంలో శనివారం వేకువజామున భక్తులు, తన శిష్యులతో మాట్లాడుతూ ఒక్కసారిగా ఆయన కూర్చున్న చోటే ఒరిగిపోయారు. భక్తులు, శిష్యులు ఆయనను పరీక్షించి ఆస్పత్రికి తరలించేలాగో తుదిశ్వాస విడిచారు. ఆయన అంత్యక్రియలు ఆదివారం మధ్యాహ్నం జరుగుతాయని శిష్యులు శనివారం తెలిపారు. ఆకలిగొన్నవారికి అన్నం పెట్టవయ్యా...అన్న తన గురువు గొలగమూడి వెంకయ్యస్వామి బోధనలను తూచ తప్పక పాటిస్తూ 38ఏళ్లుగా ఆరాధన మహోత్సవాలను మాకాని వెంకట్రావ్ క్రమం తప్పకుండా నిర్వహిస్తూ సామాజికసేవ కార్యక్రమాలతో ఎంతో గుర్తింపు పొందారు. అలాగే 30ఏళ్లుగా ప్రతి నవంబరు 16న పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. గురునిలయంలో నిత్యం అన్నదానంతోపాటు ప్రతి శనివారం ఎందరో భక్తులకు అన్నదానం విశేషంగా నిర్వహిస్తూ వచ్చారు. తన గురువు వెంకయ్యస్వామి మహిమలను కీర్తిస్తూ ఎన్నో పుస్తకాలను మాకాని వెంకట్రావ్ రచించారు. గురువు వెంకయ్యస్వామి ఉపయోగించిన దుస్తులు, సామగ్రిని గురునిలయంలో భద్రపరిచి భక్తులకు దర్శనం కలిగిస్తున్నారు. కాగా ఇటీవల మాకాని వెంకట్రావ్ అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందా రని, ఆయన ఆరోగ్యం కొంత సహకరించకపోవడం, వయోభారంతో శనివారం హఠాత్తుగా తుదిశ్వాస విడిచారని భక్తులు తెలిపారు. ఆయన మరణవార్త తెలుసుకున్న వివిధ రంగాలకు చెందిన, వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు ప్రముఖులు, భక్తులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

తాత వికృత చేష్టలు

కోట: ఐదేళ్ల బాలికపై వృద్ధుడు వికృత చేష్టలకు పాల్పడుతుండటంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన కోట శ్యాంసుందరపురంలో శనివారం జరిగింది. వివరాల మేరకు.. వరుసకు తాత అయ్యే ఓ వృద్ధుడు బాలికపై వికృత చేష్టలకు పాల్పడుతుండగా తల్లి గుర్తించింది. దీంతో స్థానికుల సాయంతో నిలదీసి పోలీసులకు అప్పగించింది. ఈ విషయమై ఎస్సై నారాయణరెడ్డిని వివరణ కోరగా స్టేషన్‌కు వచ్చిన వారు ఫిర్యాదు చేయకుండా వెళ్లిపోయినట్లు తెలిపారు.

గుట్కా వ్యాపారులపై పోలీసుల దాడులు

- రూ.4లక్షల విలువచేసే గుట్కాలు స్వాధీనం
- ఒకరు అరెస్ట్, పరారీలో ముగ్గురు



పోలీసుల అదుపులో నిందితుడు

నెల్లూరు(క్రైమ్): నిషేధిత గుట్కాలు తరలిస్తున్నారన్న సమాచారం మేరకు శనివారం ఒకటోనగర పోలీసులు దాడులు చేశారు. గుట్కా తరలిస్తున్న నలుగురు వ్యక్తుల్లో ఒకరు పోలీసులకు చిక్కగా మిగిలిన వారు పరారయ్యారు. వారి నుంచి రూ.4లక్షల విలువచేసే గుట్కాలు, బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. వివరాల్లోకి వెళ్లితే.. తోటపల్లిగూడూరు మండలానికి చెందిన కోవూరు శివ ప్రస్తుతం నగరంలోని నవాబుపేటలో ఉంటున్నాడు. తన స్నేహితులైన నగరానికి చెందిన బి.పండు, ప్రసాద్, జయరాజ్‌లతో కలిసి కొంతకాలంగా నిషేధిత గుట్కాలు, ఖైనీలను తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకొంటున్నాడు. వారి కదలికలపై ఒకటోనగర పోలీసులు నిఘా ఉంచారు. ఈ నేపథ్యంలో నిందితులు శనివారం బారాషహీద్ దర్గా సమీపంలో నిషేధిత గుట్కాలను తరలిస్తున్నారన్న సమాచారం ఒకటోనగర ఎస్‌ఐ ఎస్‌కె కరిముల్లాకు అందింది. దీంతో ఎస్‌ఐ తన సిబ్బందితో కలిసి వ్యాపారాలపై దాడిచేశారు. వారిని అదుపులోకి తీసుకొనేందుకు యత్నించగా శివ పోలీసులకు చిక్కాడు. మిగిలిన వారు పోలీసులపై దౌర్జన్యం చేసి పరారయ్యారు. దీంతో ఘటనాస్థలంలో రూ. 4 లక్షలు విలువచేసే నిషేధిత గుట్కాలను, పల్సర్‌బైక్, మొబైల్ ఫోనును స్వాధీనం చేసుకొని నిందితుడిని పోలీసుస్టేషన్‌కు తరలించారు. నిందితుడిపై కేసు నమోదు చేశారు. మిగిలిన వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఒకటోనగర ఎస్‌ఐ షేక్ కరిముల్లా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలుడిపై పంది దాడి



పంది దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన బాలుడు

నాయుడుపేటటౌన్: పంది దాడి చేయడంతో ఓ బాలుడు తీవ్రంగా గాయపడిన ఘటన పట్టణంలోని ఆర్ముగం నగర్ వీధిలో శనివారం ఉదయం జరిగింది. బాధిత కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. నెల్లూరు వెంకటేశ్వరపురానికి చెందిన కొంతమంది బుడబుక్కలలోళ్ల కుటుంబాలు జీవనోపాధి కోసం పట్టణంలోని బేరిపేట సమీపంలోని ఏఎల్‌సీఎం ఆటస్థలం ఆవరణంలో గుడారాలు వేసుకుని ఉంటున్నారు. వీరిలో పడతాప్ నావారే, వెంకటమ్మలమ్మ కొడుకు పెంచలయ్య(5) తినుబండరాలు తీసుకుని ఆర్ముగం నగర్ వైపు నుంచి కుటుంబ సభ్యులతో వస్తున్నాడు. ఈ క్రమంలో అక్కడి చెట్ల మధ్య నుంచి చిన్న పిల్లలను పోదిగి ఉన్న పంది ఒక్కసారిగా బాలుడిపై దాడి చేసింది. దీనిని గమనించిన బాలుడి కుటుంబ సభ్యులు పందిని తరిమికొట్టారు. దాడిలో రెండు కాళ్లకు తీవ్ర గాయాలైన బాలుడిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లి చికిత్స అందించారు.

పందుల స్వైర్యవీహారంపై ఆందోళన

పట్టణంలోని పలు ప్రాంతాల్లో పందుల స్వైరవీహారం చేస్తున్నా.. నగర పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాలుడిపై పంది దాడి చేసిన ఘటనపై స్థానికులు నగర పంచాయతీ కమిషనర్ ఉమామహేశ్వరరావుకు సమాచారం అందించారు. కమిషనర్ ఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో జనవాసల మధ్య పందులను కాల్చివేసేలా చర్యలు చేపట్టారు. దీంతో పందుల పెంపకం దారులు పందులను కాల్చుతున్న వారిపై దాడికి యత్నించారు. ఈ విషయమై కమిషనర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బెల్టు షాపుపై దాడి

- 74 మద్యం బాటిళ్లు పట్టివేత

తడ: పొదల్లో దాచి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టు షాపుపై తడ ఎస్‌ఐ శనివారం దాడి చేశారు. 74 మద్యం బాటిళ్లను పట్టుకున్నారు. వీటితోపాటు మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను కూడా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కి తరలించారు. పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేశారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

ఇందుకూరుపేట: మహిళ అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన మండలంలోని గంగపట్నం పల్లిపాలెం గ్రామంలో శనివారం జరిగింది. స్థానికుల కథనం మేరకు.. పల్లిపాలెం సమీపాన గిరిజన కాలనీకి చెందిన కొరగిరి ముత్యాలయ్య, మైపాడు గ్రామానికి చెందిన మానికల వెంకటరమణమ్మ(50)తో కొంత కాలంగా సహజీవనం చేస్తున్నాడు. వీరిద్దరూ శుక్రవారం రాత్రి పూటుగా మద్యం సేవించారు. ఉదయం లేచి చూసేసరికి వెంకటరమణమ్మ మరుగుదొడ్డిలో అనుమానాస్పదంగా మృతిచెంది ఉంది. ఈమె మద్యం అధికమై మృతిచెందిందా, ముత్యాలయ్య ఎమైన చేశాడా అనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకొన్న పోలీసులు మృతిపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు.

కూలదూషణపై ఫిర్యాదు

విడవలూరు: మండలంలోని పార్లపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసమ్మపై అదే గ్రామానికి చెందిన పూండ్ల శ్రీనివాసులు అనే దళితుడు శనివారం స్థానిక పోలీస్‌లకు కులదూషణపై ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ.. తనకు ప్రాపర్టీ ధృవీకరణ పత్రం ఇవ్వాలని కొంత కాలంగా పంచాయతీ కార్యదర్శి చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అప్పట్లో ఎంపీడీఓ, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లానన్నారు. అయితే ఈ విషయాన్ని ఆమె మనసులో ఉంచుకుని ఈ నెల 5న మరోసారి ధృవీకరణ పత్రం కోసం పంచాయతీ కార్యాలయం వద్ద వెళ్లగా నా మీదే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తావా... నీకు ధృవీకరణ పత్రం ఇవ్వనని కులంపేరుతో దూషించినట్లు తెలిపారు. ఈ విషయమై విడవలూరు పోలీస్‌లకు ఫిర్యాదు చేశానన్నారు.

ఇంట్లో చోరీ

నెల్లూరు(క్రైమ్): ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో గుర్తుతెలియని దుండగులు చోరికి పాల్పడ్డారు. ఈ ఘటన శనివారం కొండాయపాలెం దళితవాడలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సమాచారం మేరకు.. కొండాయపాలెం దళితవాడలో మోచర్ల దానం కుటుంబం నివాసముంటోంది. ఈ నెల నాలుగో తేదీ ఎప్పటి లాగే దానం ఇంటికి తాళం వేసుకుని, మెట్ల కింద పెట్టి పొలానికి వెళ్లాడు. తిరిగి 11గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చిచూడగా తలుపులు తెరచి ఉన్నాయి. లోపలికి వెళ్లిచూడగా బీరువా తెరచి ఉంది. అందులో ఉన్న రూ.లక్ష విలువచేసే మూడున్నర సవర్ల బంగారు ఆభరణాలు కనిపించలేదు. తాళాలు మెట్లకిందనే ఉన్నాయి. దీంతో చోరీ ఘటనపై బాధితుడు శనివారం ఐదోనగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు విచారిస్తున్నారు.

"బ్యాంక్ పరీక్షలను" ఎలా సాధించాలి అనే అంశంపై సాక్షి- TIME సెమినార్ - నేడే

SAKSHI MEDIA GROUP
T.I.M.E. Triumphant Institute of Management Education Pvt. Ltd.

నెల్లూరు: సాక్షి సహకారంతో ట్రింఫాంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ T.I.M.E. వారు నెల్లూరు వద్ద 07 జనవరి (ఆదివారం) నాడు బ్యాంక్ (PO/క్లర్క్)/ C-CGLE & CHSL పరీక్షలను ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నారు. ఈ సెమినార్ DSR కళ్యాణ మండపం, RTC బస్టాండ్ వద్ద, సోనోవిజన్ ప్రక్కన, నెల్లూరు వద్ద ఈరోజు ఉ. 9.30 గం॥లకు నిర్వహించబడుతుంది. ఆసక్తిగల అభ్యర్థులు www.time4education.comలో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చును. విద్యార్థులు నెల్లూరు- 0861 -2342324 /9985588783 వద్ద T.I.M.E వద్ద కూడా సంప్రదించవచ్చును. ఈ సదస్సుకు సాక్షి మీడియా పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తోంది.

వృద్ధురాలిని కాపాడబోయి..

నెల్లూరు(మినీ బైపాస్): బస్సులో నుంచి పడిపోతున్న వృద్ధురాలిని కాపాడబోయి విద్యార్థి తీవ్రంగా గాయపడి ఘటనపై శనివారం కేసు నమోదైంది. పోలీసుల వివరాల మేరకు.. నగరంలోని కృష్ణ చైతన్య డిగ్రీకాలేజీలో శెట్టిగుంటరోడ్డుకు చెందిన ఏటూరు లోకేష్ అనే విద్యార్థి డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం కాలేజీ అనంతరం లోకేష్ ఇంటికి కోమిట్ల బస్సులో బయలుదేరాడు. బస్సులో రద్దీ ఎక్కువగా ఉండటంతో ఓ వృద్ధురాలు డోర్ వద్ద నిలబడి ప్రయాణిస్తోంది. బోసుబొమ్మ సమీపంలో మలుపు వద్ద బస్సును అతివేగంగా తిప్పడంతో వృద్ధురాలు కిందపడబోయింది. దీంతో ఆ వృద్ధురాలిని లోకేష్ కాపాడబోయి.. డోర్ నుంచి నుంచి బయట పడిపోయాడు. కింద పడిన లోకేష్‌ను డ్రైవరు గమనించకుండా బస్సును పోనిచ్చాకడు. బస్సు వెనుక టైర్లు అతని కుడి కాలుపై పోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. విద్యార్థిని చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. నార్త్ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడికి తీవ్ర గాయాలు

రామాపురం(తడ): మండలంలోని రామాపురం వద్ద హైవేపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరంబాకం గ్రామానికి చెందిన ఆర్ రామన్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. గుమ్మిడిపూండిలో ప్రైవేట్ పరిశ్రమలో పని చేసే రామన్ విధులు ముగించుకుని బైక్‌పై ఇంటికి వస్తున్నాడు. ముందు వెళ్తున్న వ్యాన్‌ని ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడ్డ రామన్‌ని బంధువులు చెన్నైకు తరలించారు.

భవిష్యం

మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.



కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

అలరించిన పౌరాణిక పద్య నాటక ప్రదర్శనలు



కవి శివకుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం


నెల్లూరు(బృందావనం): నగరంలోని పురమందిరంలో పేరిశెట్ల రమణయ్య జ్ఞాపకార్థంగా కల్లూరు సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ప్రదర్శించిన పౌరాణిక పద్యనాటకాలు అలరించాయి. ప్రముఖ కళాకారుల ప్రదర్శించిన గయోపాఖ్యానం(యుద్ధసీను), సత్యహరిశ్చంద్ర(వారణాశి ఘట్టం, కాటిసీను), బాల నాగమ్మ(ఉద్యాన వన సీను), భక్తచింతామణి(కనువిప్పుసీను) ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తొలుత బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కళలను కాపాడుకోవాలన్న సంకల్పంతో ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శన ఏర్పాటు చేసిన ఇంజినీర్ కల్లూరు సుధాకర్‌ను అభినందించారు. కళలు, కళారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు. అనంతరం ప్రముఖ కవి, చిత్రకారుడు డాక్టర్ శివకుమార్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు ఎస్వీ రమేష్, పిన్ను గంగాధర్‌రెడ్డి, అందె శ్రీనివాసులు, పాటూరు శ్రీనివాసులు, మోజెస్, టీ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ విద్యార్థులకు ప్రోత్సాహకాలు

నెల్లూరు(బృందావనం): టీవీఎస్ కల్యాణ సదన్ ఆధ్వర్యంలో ప్రతిభగల పేద బ్రాహ్మణ విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందజేయనున్నట్లు సత్రం మేనేజింగ్ ట్రస్టీ పీఎస్సార్‌కే మూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్, ఆ పైన చదువుతున్న విద్యార్థులు ఈ నెల 25లోగా టీవీఎస్ కల్యాణ సదన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు పత్రాలను ఈ నెల 8 నుంచి ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పొందవచ్చని తెలిపారు. అవకాశాన్ని ప్రతిభగల బ్రాహ్మణ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సోమశిలలో 37.060 టీఎంసీలు

సోమశిల: సోమశిల జలాశయంలో శనివారం సాయంత్రానికి 37.060 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి 540 క్యూసెక్కుల వరద కొనసాగుతోంది. జలాశయం నుంచి పెన్నార్ డెల్టాకు 2300, ఉత్తరకాలువకు 450, దక్షిణకాలువకు 400 వంతున విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలో 93.446 మీటర్ల మట్టం నమోదు అయింది. సగటున 121 క్యూసెక్కుల నీరు ఆవిరి రూపంలో వృథావుతోంది.



కండలేరులో 16,080 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో శనివారం నాటికి 16.080 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు కండలేరు జలాశయం ఈఈ కృష్ణకుమార్ తెలిపారు. సాగు, తాగునీటికి సత్యసాయిగంగ కాలువ ద్వారా 2150, పిన్నేరువాగుకు 100, మొదటి బ్రాంచ్ కాలువకు 50, లోలెవల్ స్లూయిస్‌కు 170, ఎడమ కాలువకు 120 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు ఆయన వివరించారు.

చేనేతలను ఆదుకోవాలని వినతి

నెల్లూరు(అర్బన్): కుటుంబమంతా కష్టపడిన పోషణ జరగని చేనేత కార్మికులను ఆదుకోవాలని రాష్ట్ర చేనేత కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు, సీపీఐ సీనియర్ నాయకుడు పముజుల దశరథరామయ్య కోరారు. ఈ మేరకు కోడూరుపాడులో శనివారం జరిగిన జన్మభూమిలో సీఎం చంద్రబాబునాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పముజల మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా నుంచి వలస వచ్చిన చేనేత కార్మికులు నారాయణరెడ్డిపేట పరిసర ప్రాంతాల్లో అద్దె ఇళ్లలో కాపురం ఉంటున్నారని, పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరారు. జిల్లాలోని చేనేత కార్మికులకు ఇంటితో పాటు షెడ్డు నిర్మాణం కోసం కనీసం 28 అంకణాల స్థలాన్ని కేటాయించాలని కోరారు. సొసైటీల్లో లేకుండా సొంత మగ్గాలు ఉండే కార్మికులకు నాబార్డు రుణాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల ఆరోగ్య స్కీంను రూ.15వేల నుంచి రూ.50వేలకు పెంచాలని, చేనేత పార్కును, చేనేత బజారును ఏర్పాటు చేయాలని కోరారు.

నేడు 5కే రన్

నెల్లూరు(అర్బన్): ఫ్లెమింగో పక్షుల పండగ, జన్మభూమి–మాఊరు కార్యక్రమాలను పురస్కరించుకుని ఆదివారం ఉదయం 6 గంటలకు 5కే రన్ నిర్వహించనున్నట్లు జేసీ ఇంతియాజ్ అహ్మద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ఏబీఎం కాంపౌండ్ నుంచి ఏసీ స్టేడియం వరకు 5కే రన్ కొనసాగుతుందన్నారు. అనంతరం స్టేడియంలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నెల్లూరు వాతావరణం

గరిష్టం: 31.0°/ కనిష్టం: 20.5°

నేడు
తేలికపాటి గాలులు వీస్తాయి.
ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది.
ఉదయం ఆహ్లాదకరంగా ఉంటుంది.
గరిష్టం 31 డి.సె. కనిష్టం 21 డి.సె.

సోమవారం
చిరుగాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఉదయం వాతావరణం వేడిగా ఉంటుంది.
గరిష్టం 31 డి.సె. కనిష్టం 20 డి.సె.

మంగళవారం
తేలికపాటి గాలులు వీస్తాయి.
ఉదయం ఆహ్లాదంగా ఉంటుంది.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 32 డి.సె. కనిష్టం 22 డి.సె.

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ –	ఖాళీ లేవు
వసంతోత్సవం –	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం –	ఖాళీ లేవు

నెల్లూరు బులియన్

బంగారం	
ఒక గ్రాము	రూ.2,825
సవర	రూ.22,600
వెండి కిలో	రూ.42,100
గ్రాము రిటైల్ ధర	రూ.42.10

(బులియన్ మార్కెట్ సమాచారం మేరకు)

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ చికెన్ ధరలు

బ్రాయిలర్	₹ 90
లేయర్	₹ 60
బ్రాయిలర్ చికెన్	₹146
స్కిన్‌లెస్ చికెన్	₹ 172
లేయర్ చికెన్	₹ 102

నిమ్మ ధరలు(బస్తా)

	సన్నవి	పెద్దవి	పండ్లు
వెంకటగిరి	500	1200	600
పొదలకూరు	550	1000	300
గూడూరు	600–800	900–1800	300–600

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటుంది. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల్లోని ఉత్తర ప్రాంతాల్లో చలి పెరగనుంది. దేశంలోని వాయువ్య ప్రాంతంతోపాటు తూర్పు మధ్యప్రదేశ్‌లో చలి గాలులు వీచే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
30.4°/15.4°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.8	04.2
కోల్‌కతా	23.4	11.6
బెంగళూరు	27.2	14.7
ముంబై	29.6	15.7
చెన్నై	29.1	20.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	31.0/20.5	రాజమండ్రి	29.9/18.2
కర్నూలు	31.0/17.5	తాడేపల్లిగూడెం	29.9/18.2
అనంతపురం	30.8/15.0	చిత్తూరు	29.8/15.8
ఒంగోలు	30.6/20.1	తిరుపతి	29.8/15.8
మహబూబ్‌నగర్	30.6/16.1	విజయవాడ	29.7/17.0
నిజామాబాద్	30.6/14.4	హైదరాబాద్	29.6/13.1
మెదక్	30.5/10.3	రంగారెడ్డి	29.6/13.1
గుంటూరు	30.4/15.4	వరంగల్	29.3/12.0
కడప	30.3/16.0	నల్లగొండ	29.1/15.4
ఖమ్మం	30.2/09.4	కాకినాడ	29.0/18.5
ఆదిలాబాద్	30.2/07.4	శ్రీకాకుళం	28.8/14.4
కరీంనగర్	30.0/11.2	విజయనగరం	28.8/14.4
ఏలూరు	29.9/18.2	విశాఖపట్నం	28.7/18.5

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.12.30 ప్రాపర్టీ ప్లస్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.00 రీజనల్ న్యూస్
సా.06.30 న్యూస్ ఫీచర్
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్




హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్క్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : సిటీ - 99492 63138 సెంట్రల్ - 80088 95007 పొగతోట - 94415 23048 స్టోన్‌హౌస్‌పేట- 93471 06165 బృందావనం - 90303 48021 క్రైమ్ - 94939 49370



కడియం టూ సింహపురి

పూలు, అలంకరణ మొక్కలు ఆహ్లాదాన్ని పంచుతాయి. పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తాయి. అటువంటి మొక్కలను విక్రయిస్తూ సింహపురివాసులకు ఆహ్లాదాన్ని పంచుతూ తాము జీవనోపాధి పొందుతున్నారు రాజమండ్రి ప్రాంతవాసులు.



← రెడ్‌సాంగ్ మొక్క



కార్పెట్ గ్రీన్ మొక్క



రోజా పూల మొక్కలు



చేమంతి పూల మొక్కలు

నెల్లూరు(వీఆర్సీ సెంటర్): నగరంలోని మినీబైపాస్ రోడ్డు సింహపురి కడియంగా పేరొందుతోంది. సర్వేపల్లి కాలువ కట్టపై ఏర్పాటు చేసిన నర్సరీల్లోని పూల, అలంకరణ మొక్కలు సింహపురి వాసులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. రాజమండ్రి ప్రాంత వాసులు ఇక్కడ పదేళ్లుగా నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను విక్రయిస్తున్నా, నాలుగేళ్లుగా నగర వాసులు పెద్ద సంఖ్యలో మొక్కలను కొనుగోలు చేస్తున్నారు. దీంతో వ్యాపారులకు నర్సరీలను జీవనోపాధిగా మారాయి.

సర్వేపల్లి కాలువ వరం

నగరంలోని అన్ని ప్రాంతాలవారు మినీబైపాస్‌రోడ్డు మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రోడ్డు వెంబడి ఉన్న సర్వేపల్లి కాలువ నర్సరీల నిర్వాహకులకు వరంలా మారింది. కాలువపై ఉన్న ఖాళీ స్థలంలో మొక్కలను దిగుమతి చేసుకుని అందులోని నీటితో కాపాడుకుంటూ వ్యాపారం సాగిస్తున్నారు.

అందుబాటు ధరల్లో మొక్కలు

నర్సరీల నిర్వాహకులు కడియం, కోనసీమ, పూణే, బెంగుళూరు, తదితర ప్రాంతాల నుంచి మొక్కలను తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. రకరకాల పూల మొక్కలతో పాటు అలంకరణ మొక్కలు నర్సరీల్లో అందుబాటులో ఉంచుతున్నారు. ప్రధానంగా గులాబి, మందార, బంతి, చేమంతి, కస్తూరి, మల్లి వంటి పూల మొక్కలు నర్సరీల్లో లభిస్తున్నాయి. వీటితో పాటు సపోటా, మామిడి, అరటి, నిమ్మ, మిరప మొక్కలను విక్రయిస్తున్నారు. అలాగే ఇళ్లు, కార్యాలయాల్లో అలంకరణకు వినియోగించే మొక్కలు రూ.60 నుంచి రూ.500 ధరల్లో అందుబాటులో ఉన్నాయి. అలాగే సంవత్సరంలో 8 నెలలు ఎరుపురంగు, నాలుగు నెలలు ఆకుపచ్చ వర్ణం ఆకులతో కనిపించే రెడ్‌పాన్ సిటీ వంటి మొక్కలను అందిస్తున్నారు. అత్యంత ఖరీదైన సంక్రాంతి కోపర్ చెట్టు సైతం ఇక్కడి నర్సరీల్లో దొరుకుతోంది. అలాగే రకరకాల పూలకుండీలను సైతం విక్రయిస్తున్నారు.



SUNDAY SPECIAL

11 నెలలు సింహపురిలోనే..

రాజమండ్రి ప్రాంతానికి చెందిన నర్సరీల నిర్వాహకులు ఏడాదిలో 11 నెలలు నెల్లూరులోనే మొక్కలు విక్రయిస్తూ జీవనోపాధి సాగిస్తున్నారు. నెల రోజులు మాత్రమే స్వగ్రామంలో గడుపుతున్నారు. ఇటీవల కాలంలో ఇళ్లలో మొక్కలను పెంచడం పెరగడంతో కుటుంబ సమేతంగా నర్సరీల్లోనే ఉంటూ మొక్కలను విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్నట్లుగా వ్యాపారులు చెబుతున్నారు.



విక్రయానికి సిద్ధంగా ఉన్న పూలకుండీలు



మందార పూజల మొక్కలు

జీవనోపాధికి ఇబ్బంది లేదు



మాది రాజమండ్రి వద్ద ఉన్న కోరుమెల్లి గ్రామం. గ్రామంలో రెండెకరాల పొలం కౌలుకు తీసుకుని వరి సాగు చేసేవాడ్ని. ఒక్కో సంవత్సరం పంట దిగుబడి ఆశించిన స్థాయిలో రాక నష్టాలు వస్తుండడంతో నాలుగేళ్ల క్రితం నెల్లూరులో పూలమొక్కల నర్సరీ పెట్టాను. అప్పట్నుంచి జీవనోపాధికి డోకా లేదు.

– *వీరాస్వామి, కోరుమెల్లి*

ఆరు నెలలే వ్యాపారం



పదో తరగతి వరకు చదువుకుని నర్సరీలు చూసుకుంటూ ఉండేవాడ్ని. అయితే అక్కడ పోటీ పెరగడంతో ఆదాయం రాక నెల్లూరులో నర్సరీ నిర్వహిస్తున్నా. ఏడాదిలో సెప్టెంబరు నుంచి ఫిబ్రవరి వరకు ఆరు నెలల పాటు వ్యాపారం బాగుంటుంది.

– *సత్తిబాబు, కడియం*

నర్సరీపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాం



కుటుంబ సభ్యులం అందరం నర్సరీపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాం. కడియం, తదితర ప్రాంతాల నుంచి మొక్కలు తెచ్చి నెల్లూరులో విక్రయిస్తున్నాం. వర్షాకాలంలో ఒక్కో రోజు రూ.5వేల వరకు వ్యాపారం సాగుతుంది. ఇటీవల నర్సరీలు ఎక్కువ కావడంతో పోటీ పెరిగింది. – *నవీన్, రాజమండ్రి*

ఉత్సాహంగా వీ2కే రన్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఓవెల్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వీ2కే రన్ ఫర్ ఇండియా ఉత్సాహంగా సాగింది. ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుంచి స్వర్ణాల చెరువు వరకు సాగిన పరుగులో విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం వనంతోపులోని ఓవెల్ స్కూల్‌లో ట్విలైట్ ఫిస్ట్‌ను నిర్వహించారు. ఫుడ్‌మేళా, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, వాలీబాల్ మ్యూజికల్ చైర్స్, రంగోలి, అంత్యాక్షరి, కపుల్ వాక్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ ఆర్ వేణు, సీఈఓ ప్రమీల, డీఓ మీనాక్షి, వైస్‌ప్రిన్సిపల్ రమేష్, ఏఓ శ్రీనివాసులు, ప్రైమరీ ఇన్‌చార్జి నాగలక్ష్మి, ప్రీప్రైమరీ ఇన్‌చార్జి రజని పాల్గొన్నారు.

నెల్లూరు పోలీసుల పనితీరు భేష్

నెల్లూరు(క్రైమ్): నెల్లూరు పోలీసుల పనితీరు భేష్ అని సీఎం చంద్రబాబునాయుడు కొనియాడారు. క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేస్తున్నారని.. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. సీఎం జిల్లా పర్యటన సందర్భంగా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడంపై సంతృప్తి వ్యక్తం చేసి కొనియాడారని సిబ్బందికి ఎస్పీ తెలిపారు. సీఎం పర్యటన అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో ముఖాముఖి నిర్వహించిన ఎస్పీ మాట్లాడారు. జిల్లా పోలీసుల పనితీరు సక్రమంగా ఉండదనే అపవాదు గతంలో ఉండేదని, దీన్ని తొలగించేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టి సఫలీకృతులయ్యామన్నారు. పోలీస్ పనితీరులో ఎన్నో మార్పులొచ్చాయని, సీఎం పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సిబ్బంది నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. అందరి సమష్టి కృషితోనే సీఎం ప్రశంసలను పొందామని, ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో పనితీరును మరింత మెరుగుపర్చుకొని ప్రజలకు సేవ చేద్దామని పిలుపునిచ్చారు. అధికారులు, సిబ్బందికి జీవీఈ రివార్డులను ఎస్పీ ప్రకటించారు.



మాట్లాడుతున్న ఎస్పీ రామకృష్ణ

కందుకూరి షాపింగ్ మాల్ నెక్లెస్ విజేత సుదీక్ష

నెల్లూరు(బృందావనం): క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండగను పురస్కరించుకొని కందుకూరి షాపింగ్ మాల్ నాలుగో నెక్లెస్ డ్రా విజేతగా సుదీక్ష(కూపన్ నంబర్ 033223, భక్తవత్సలనగర్) నిలిచారు. షాపింగ్‌మాల్‌లో శనివారం రాత్రి నాలుగో నెక్లెస్‌డ్రాను మేయర్ అబ్దుల్ అజీజ్ తీసి, విజేతను అభినందించారు. గత వారం నెక్లెస్ డ్రా విజేత ఉదయకుమార్‌కు నెక్లెస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కందుకూరి షాపింగ్‌మాల్ అధినేత విజయభాస్కర్‌రావు మాట్లాడారు. పండగల సందర్భంగా అన్ని విభాగాల్లో సరికొత్త స్టాక్ వచ్చిందని, అన్ని వస్త్రాలను హోల్‌సేల్ ధరలకే అందజేస్తున్నామన్నారు. ఒక చీర ధరకు మూడు చీరలు, ఒక ప్యాంట్ ధరకు మూడు ప్యాంట్లు, ఒక షర్ట్ ధరకు మూడు షర్టులు, ఒక చుడీదార్ ధరకు మూడు చుడీదార్లను అందజేస్తున్నామన్నారు. కార్పొరేటర్లు రాజానాయుడు, వహీదా, టీడీపీ నాయకులు నన్నేసాహెబ్, షంషుద్దీన్, షాపింగ్‌మాల్ నిర్వాహకులు సుధీర్‌కుమార్, రాజు, గిరి, చాంద్‌బాషా, మస్తాన్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బంగారు నెక్లెస్‌ను అందజేస్తున్న మేయర్

జన్మభూమి సభ రసాభాస

కావలి రూరల్: జన్మభూమి కమిటీల పేరుతో అర్హులకు పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలు అందకుండా అడ్డుకుంటున్నారని రుద్రకోట వాసులు జన్మభూమి సమావేశంలో అధికారులు, టీడీపీ నాయకులను నిలదీశారు. మండలంలోని రుద్రకోటలో సర్పంచ్ దేవళ్ల యానాదయ్య అధ్యక్షతన శనివారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ లింగారెడ్డి జ్యోతి, ఎంపీపీ పత్రి మహేశ్వరి, పంచాయతీ విస్తరణాధికారి ఆదినారాయణ, ఎంపీటీసీ తూళ్లూరు సామ్రాజ్యం, మాజీ సర్పంచ్ వాకా కోటారెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేవళ్ల బసవయ్య, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మూడేళ్లుగా జరిగిన జన్మభూమిలో పింఛన్ల కోసం అర్జీలిచ్చామని, ఇప్పటికీ పింఛన్లు మంజూరు కాలేదని, జన్మభూమి కమిటీల పేరుతో కేవలం టీడీపీ కార్యకర్తలకే అందిస్తూ అర్హులకు మొండిచేయి చూపిస్తున్నారని నిలదీశారు. ఇంతలో టీడీపీ నేతలు తూళ్లూరు మల్లికార్జున, బీమా రంగారావు, తదితరులు కలగజేసుకున్నారు. దీంతో గ్రామస్తులు, టీడీపీ నాయకులకు తీవ్ర వాగ్వాదం జరిగింది. తీవ్రరూపం దాల్చడంతో అధికారులు, స్థానికులు కలగజేసుకొని సర్దుబాటు చేశారు. రుద్రకోట మాజీ సర్పంచ్ వాకా కోటారెడ్డి రుద్రకోట చెరువుకు నీళ్లు వచ్చే కాలువ అటవీశాఖ అనుమతుల్లేక ఆగిపోయిందని, పూర్తి చేస్తే రుద్రకోట, చెన్నాయపాలెం, పెద్దపట్టపుపాళేనికి సాగునీరు అందుతుందని అధికారులకు తెలిపారు. అనంతరం రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు.



రుద్రకోట సభలో టీడీపీ నేతలు, గ్రామస్తులకు మధ్య వాగ్వాదం

ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలు



మాట్లాడుతున్న శ్రీనివాసులు



సీపీఎం నేతల ర్యాలీ

▶ సీపీఎం జిల్లా మహాసభలో వక్తలు

విడవలూరు: ఉద్యమాలే ఊపిరిగా ప్రజల పక్షాన నిలిచి పోరాటాలు చేస్తున్నామని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు శ్రీనివాసులు పేర్కొన్నారు. విడవలూరులో శనివారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న జిల్లా మహాసభలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. సీపీఎంకు ఎర్రసూరీడుగా ఉన్న పుచ్చలపల్లి సుందరయ్య ఇలాకాలో జిల్లా మహాసభలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సీపీఎం ఆవిర్భావం నుంచే ప్రజల పక్షాన నిలిచి వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటాలు చేశామన్నారు. సీపీఎంను గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. తొలుత స్థానిక సాయిబాబా మందిర సమీపంలో సీపీఎం స్థూపాన్ని ప్రారంభించారు. జిల్లా మహాసభల సందర్భంగా విడవలూరులో కామ్రేడ్లు కదం తొక్కారు. గ్రామంలో భారీ స్థాయిలో ర్యాలీని నిర్వహించారు. కళాజాతాలు, జానపద గీతాలతో కళాకారులు నృత్యాలు చేస్తూ అలరించారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మధు, జక్కా వెంకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు పాటూరు రామయ్య, చంద్రా రాజగోపాల్, జొన్నలగడ్డ వెంకమరాజు, శ్రీరాములు, విడవలూరు మండల కార్యదర్శి తుళ్లూరు గోపాల్, అన్ని మండలాల కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మోదీ, చంద్రబాబు అసమర్థులు

కేంద్ర, రాష్ట్రాల్లో పాలన అదుపుతప్పిందని, కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు అసమర్థులుగా మిగిలిపోయారని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు శ్రీనివాసులు విమర్శించారు. విడవలూరులోని సాయిబాబా కల్యాణ మండపంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో చంద్రబాబు జన్మభూమి పేరిట తన సొంత డప్పు కొట్టుకుంటున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు భృతి అందిస్తామని చెప్పి మాట తప్పారని గుర్తుచేశారు. పోలవరం నిర్మాణంలో చంద్రబాబు మాట తప్పారని, నదుల అనుసంధానం కూడా నీటి మూటలుగా మిగిలిపోయిందని ఆరోపించారు. ఇటీవల మహారాష్ట్రలో దళితులపై జరిగిన దాడి సిగ్గుచేటన్నారు. మోదీ వచ్చిన అనంతరం దేశంలో దళితులకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రా రాజగోపాల్, మధు పాల్గొన్నారు.


నేటితో ముగియనున్న రాపత్తు ఉత్సవాలు

నెల్లూరు(బృందావనం): రంగనాయకులపేటలోని శ్రీదేవీ, భూదేవీ సమేత తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో అధ్యయనోత్సవాల్లో భాగంగా జరుగుతున్న రాపత్తు ఉత్సవాలు ఆదివారంతో ముగియనున్నాయి. తల్పగిరి రంగనాథస్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు ఆదివారం చివరిరోజు కానుంది. అధ్యయనోత్సవాల్లో జరుగుతున్న రాపత్తు ఉత్సవాల్లో తొమ్మిదో రోజు ఉత్సవానికి ఉభయకర్తగా భాస్కరుని నందకిషోర్ వ్యవహరించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మంచికంటి సుధాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

● మూలాపేటలోని రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారు, గోదాదేవి అమ్మవారు విశేషాలంకారంలో దర్శనమిచ్చారు. గోదా దేవి అమ్మవారికి ఊంజల్‌సేవ, దీపాలంకరణ సేవను విశేషంగా నిర్వహించారు.



తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో..



వేణుగోపాలస్వామి ఆలయంలో..

ఆర్టీసీలో పండగ బాదుడు

నెల్లూరు(క్రైమ్): పండగల ప్రయాణమంటేనే సామాన్యులు హడలిపోతున్నారు. పండగల పేరిట అటు ప్రైవేట్, ఇటు ఆర్టీసీ బస్సులు ప్రయాణికుల జేబులకు చిల్లులు పెడుతున్నాయి. ప్రైవేట్ బస్సు సర్వీసులు సాధారణ టికెట్‌పై నూరు నుంచి 200 శాతం అదనంగా చార్జీలను పెంచేయగా తామేమీ తక్కువ కాదనే రీతిలో ఆర్టీసీ సైతం స్పెషల్ బస్సుల పేరుతో సాధారణ చార్జీపై 50 శాతం అదనంగా పెంచి ప్రయాణికులను నిలువుదోపిడీ చేసేందుకు రంగం సిద్ధం చేసింది. ఇతర ప్రాంతాల నుంచి ఈ నెల 10 నుంచి 13 వరకు, తిరిగి ఈ నెల 15 నుంచి 17 వరకు ప్రయాణానికి డిమాండ్ అధికంగా ఉంటుంది. ఇప్పటికే ఆయా ప్రాంతాలకు బస్సు సీట్లు రిజర్వ్ చేసుకునే పనిలో ప్రజలు నిమగ్నమయ్యారు.

282 ప్రత్యేక సర్వీసులు

సంక్రాంతి పండగను పురస్కరించుకొని ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 10 నుంచి నెల్లూరు రీజియన్‌లో 282 ప్రత్యేక బస్సు సర్వీసులను నడిపేందుకు ఆర్టీసీ చర్యలు చేపట్టింది. సాధారణ బస్సులతో పాటు ప్రత్యేక బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ప్రధానంగా హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, కడప, రాజంపేట రూట్లకు డిమాండ్ ఉండటంతో ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక సర్వీసులను నడపనుంది. హైదరాబాద్‌కు 150, బెంగళూరుకు 60, చెన్నైకు 48, కడపకు 20, రాజంపేటకు 4 సర్వీసులను ఏర్పాటు చేసింది. పండగ వేళ ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలను కల్పించాల్సి ఉండగా, ఆ దిశగా ఇప్పటి వరకూ అధికారులు చర్యలు తీసుకోలేదు.

శుభమస్తు కారు లక్కీడిప్ డ్రా విజేత అరుణ

తిరుపతి కల్చరల్: సంక్రాంతిని పురస్కరించుకొని రెండు పండగలు, 200 ఆఫర్లలో భాగంగా తిరుపతి వీవీ మహల్ రోడ్డులోని శుభమస్తు షాపింగ్ మాల్‌లో శనివారం రాత్రి నాలుగో లక్కీడిప్ డ్రాను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ సుచరిత, భానుప్రకాష్‌రెడ్డి, ఈఎస్‌వీసీ డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్, అదనపు ఎస్పీ ఎమ్వీఎస్ స్వామి హాజరై లక్కీడిప్ డ్రా ద్వారా విజేతలను ఎంపిక చేశారు. కారు విజేతగా రైల్వే కోడూరుకు చెందిన అరుణ నిలిచారు. పట్టుచీర విజేతగా తిరుపతికి చెందిన జ్యోత్స్న నిలిచారు. అనంతరం అతిథులను శుభమస్తు షాపింగ్ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. మాల్ అధినేత బయ్యా శ్రీనివాసులు, సాయిచంద్, పీఆర్ఓ సురేష్ పాల్గొన్నారు.



విజేతకు పట్టుచీరను అందజేస్తున్న అతిథులు

ఇంజినీరింగ్, ఫార్మసీ విద్యపై సదస్సు నేడు

రాజంపేట: ఏఐటీఎస్ ఆధ్వర్యంలో ఒకే రోజు ఐదు జిల్లాల్లో ఇంజినీరింగ్, ఫార్మసీ విద్యపై అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు ఏఐటీఎస్ అధినేత చొప్పా గంగిరెడ్డి, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఈడీ చొప్పా అభిషేక్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే సదస్సుకు నిపుణులు హాజరై ఫార్మసీ, ఇంజినీరింగ్ విద్యపై విలువైన సూచనలు, సలహాలివ్వనున్నారు. నెల్లూరులో హోటల్ భవానీ రెసిడెన్సీలో సదస్సు జరగనుంది. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం కరువు

- సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి

వెంకటాచలం: చంద్రబాబు పాలనలో క్రీడాకారులకు ప్రోత్సాహం కరువైందని వైఎస్సార్ సీపీ నెల్లూరు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. వెంకటాచలంలో శనివారం జెడ్పీటీసీ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పుల్లెల గోపీచంద్, పి.వి.సింధు తదితర క్రీడాకారులు పతకాలు సాధిస్తే చంద్రబాబు తన గొప్పతనంగా చెప్పుకుంటున్నారని, అయితే మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు నిధులు వెచ్చించడంలేదని ఆరోపించారు. బడ్జెట్‌లో క్రీడారంగానికి మొక్కుబడిగా నిధులు కేటాయించడంతో ప్రతిభ ఉన్నా క్రీడాకారులకు మరుగునపడిపోతున్నారన్నారు. క్రీడలకు నిధులను ఎక్కువగా కేటాయిస్తే పి.వి.సింధు లాంటి వారెందరో వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఎన్నికల సమయంలో నియోజకవర్గానికి ఒక స్టేడియం నిర్మిస్తామని చెప్పి, తర్వాత ఆ విషయమే మర్చిపోయారని విమర్శించారు. గ్రామీణస్థాయిలో క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. తాను జెడ్పీ చైర్మన్‌గా ఉన్న సమయంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అనేక రకాల పోటీలు నిర్వహించానని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వెంకటాచలం మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి కనుపూరు కోదండరామిరెడ్డి, జెడ్పీటీసీ మందల వెంకటశేషయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కె.చెంచుకృష్ణయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి వెలిబోయిన వెంకటేశ్వర్లు, పోచారెడ్డి సుధాకర్‌రెడ్డి, మందల పెంచలయ్య, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు అడపాల ఏడుకొండలు, చీకుర్తి నరసయ్య, మండల కోఆప్షన్‌సభ్యులు హుస్సేన్ పాల్గొన్నారు.


వెంకటాచలంలో జెడ్పీటీసీ కప్ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కాకాణి

పార్టీ బలోపేతానికి కృషి

- జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి

